# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 47 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | శనివారం | 17-5-2025 | వెల : .రూ. 5.00


## ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తి చాటాం

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక

-మిగతా 2 లో


## రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

### వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్

- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ







హైదరాబాద్, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.

-మిగతా 2 లో



## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

- రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ


రాజన్న సిరిసిల్ల, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియచేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం

-మిగతా 2 లో

## కమిషన్లతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వమే

- అధికారం పోవడంతో దిక్కుతోచని కేటీఆర్
- మండిపడ్డ మంత్రి సీతక్క






హైదరాబాద్,మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని మంత్రి సీతక్క ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడని ఆమె మండిపడ్డారు. శుక్రవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ.. చెల్లి కవిత రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుందని

-మిగతా 2 లో



## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

### ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు

హైదరాబాద్, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ పక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది.

-మిగతా 2 లో

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

- రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు



కాళేశ్వరం, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారే అప్పజేప్పారు. భట్టి సరస్వతి

-మిగతా 2 లో

## డిఫెన్స్‌కు మరో 50 వేల కోట్లు..!



### ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

- మరో 50వేల కోట్లు కేటాయించనున్న కేంద్రం
- తాజా కేటాయింపులపై సన్నాహాలు?
- మొత్తం రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లు



న్యూఢిల్లీ మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని

-మిగతా 2 లో



## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

భుజ్, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్) దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్

-మిగతా 2 లో

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి తరువాయి)

భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

(మొదటి తరువాయి)

నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్దమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్దమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. టెంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. లతెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.

## కార్గో షిప్‌లో పాక్ జాతీయుడు..

### భారత్‌లోకి ప్రవేశం నిరాకరణ



**బెంగళూరు**

భారత పోర్ట్‌కు చేరుకున్న విదేశీ కార్గో షిప్‌లో పాకిస్థాన్ జాతీయుడు ఉన్నాడు. దీంతో పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. భారత్‌లోకి అతడి ప్రవేశాన్ని నిరాకరాంచారు. పోర్డులోకి అడుగుపెట్టకుండా నిరోధించారు. మే 12న ఇరాక్‌కు చెందిన ఎంటీఆర్ ఓషన్ అనే కార్గో షిష్ బిటుమెన్ లోడ్‌తో కర్ణాటకలోని కార్వార్ పోర్టుకు చేరుకున్నది. అందులో షిప్ కెప్టెన్‌తో సహా 14 మంది భారతీయులు, ఇద్దరు సిరియన్లు, ఒక పాకిస్థాన్ జాతీయ సిబ్బంది ఉన్నారు.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. వారి వీసాలను కూడా రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాక్ కార్గో నౌకలో పాకిస్థాన్ జాతీయుడు ఉన్నట్లు తెలుసుకుని కార్వార్ పోర్టు పోలీసులు, అధికారులు అలెర్ట్ అయ్యారు. ఆ కార్గో షిప్‌లోకి వారు వెళ్లారు.

# డిఫెన్స్ కు మరో 50 వేల కోట్లు

(మొదటి తరువాయి)

ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

(మొదటి తరువాయి)

పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తి చాటాం

(మొదటి తరువాయి)

విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు-చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్దేశం అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు- పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. ఎందుకంటే, మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## కమిషన్లతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వమే

(మొదటి తరువాయి)

అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ కమిషన్ల ప్రభుత్వం అన్నారు. కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క ఆరోపించారు. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది. ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కు ముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తూ కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్యశ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గంలో3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఎ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పెటటొదని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని సీతక్క చెప్పుకొచ్చారు.

## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

(మొదటి తరువాయి)

బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు సమాచారం.

## 2025 మే 17, శనివారం తెలుగు పంచాంగం



మాసం - పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
పంచమి: మే 17, తెల్లవారుజామున 5:13 AM నుండి మే 18, తెల్లవారుజామున 6:44 AM వరకు
నక్షత్రం
పూర్వాషాఢ: మే 17, సాయంత్రం 6:01 PM వరకు
ఉత్తరాషాఢ: మే 17, సాయంత్రం 6:01 PM నుండి మే 18, సాయంత్రం 7:59 PM వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:47 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38 PM
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: మే 17, రాత్రి 10:43 PM
చంద్రాస్తమయం: మే 18, ఉదయం 9:56 AM
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:11 AM - 4:59 AM
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:46 AM - 12:38 PM
అమృతకాలం: మధ్యాహ్నం 12:57 PM - 2:42 PM
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 9:00 AM - 10:36 AM
యమగండం: మధ్యాహ్నం 1:48 PM - 3:24 PM
గులికకాలం: ఉదయం 6:12 AM - 7:48 AM
దుర్ముహూర్తం:
ఉదయం 6:56 AM - 7:47 AM
మధ్యాహ్నం 3:11 PM - 4:03 PM
వర్జ్యం: రాత్రి 12:07 AM - 1:53 AM (మే 18)

# పట్టాలు దాటుతుండగా ఊహించని ఘటన



**తిమ్మాపూర్, మే 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అదృష్టం కలిసి వస్తే ఎంత పెద్ద ప్రమాదం నుంచి అయినా తప్పించుకుంటారు కొందరు. లేకపోతే చిన్న ప్రమాదాలకే ప్రాణాలు కోల్పోతుంటారు. పెద్ద పెద్ద ఆక్సిడెంట్‌ల నుంచి ఎలాంటి దెబ్బలు తగలకుండా కొంతమంది ప్రాణాలతో బయటపడతారు. వీరిని చూసే అంటారేమో వీళ్లకు భూమి మీద ఇంకా నూకలు ఉన్నట్టున్నాయి అని. ఇలాంటి ఘటనే రంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. ఓ కార్మికుడు తన పనిని ముగించుకుని ఇంటి బాట పట్టాడు. ఈ క్రమంలో అతడు రైలు పట్టాలు దాటాల్సి వచ్చింది. కానీ ఇంతలోనే ఊహించని ఘటన చోటు చేసుకుంది. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ రైల్వే స్టేషన్‌లో ఓ కార్మికుడు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. కంపెనీలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతున్నాడు. అయితే అక్కడున్న గూడ్స్ ట్రైన్ అకస్మాత్తుగా ముందుకు కదలడంతో ఆ కార్మికుడు రైలు పట్టాలపై పడుకున్నాడు. గూడ్స్ ట్రైన్ వెళ్లిపోయిన తర్వాత ప్రాణాలతో బయటపడ్డాడు. ఒనిన్న (గురువారం) సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. తిమ్మాపూర్ ఒక పారిశ్రామిక వాడ. తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ చుట్టూ అనేక పరిశ్రమలు ఉంటాయి. ఒక సైడ్ రెసిడెన్షియల్ క్వాటర్స్ ఉండగా, మరో పక్క పరిశ్రమలు ఉంటాయి. తరచుగా అటూ ఇటూ వెళ్లేవాళ్లంతా పుట్‌ఓవర్ బ్రిడ్జ్‌ను ఉపయోగించకుండా కింద నుంచే వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు ఆగి ఉన్న గూడ్స్ రైలు ముందు నుంచి వెళ్తున్నాడు. అయితే అకస్మాత్తుగా గూడ్స్ రైలు కదిలింది. ఈ సమయంలో ఏం చేయాలో తెలియక ఓ క్షణం భయాందోళనకు గురయ్యాడు. మళ్లీ అంతలోనే ప్రాణాలు దక్కించుకునేందుకు ట్రాక్ మధ్యలో పడుకుండిపోయాడు. మొత్తం గూడ్స్ రైలు వెళ్లిన తర్వాతే సదరు కార్మికుడు లేవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. ఇలాంటి ఘటనలు రెండు మూడు చోటు చేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనను అక్కడున్న కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. పెద్ద ప్రమాదం నుంచే తప్పించుకున్నాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు, అధికారులు



**కడ్తాల్, మే16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని నాగిరెడ్డి గూడ, న్యామతాపూర్, గ్రామాల్లో రైతులకు జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వి. అనితా, టి. సుప్రజా, విద్యాసాగర్ రావు మాట్లాడుతూ రైతు దగ్గరకే తాము వచ్చి వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకోడం చాలా హర్షణీయం అని అన్నారు. నేల సంరక్షణకు అంతర్ పంటలు వేయాలని రాబోయే రోజులలో నీటి ఎద్దడి పెరుగుతుందని దానికి అనుగుణంగా బిందు సేద్యం ద్వారా సాగును కొనసాగించాలని రైతులకు శాస్త్రవేత్త లు అధికారులు సూచించారు. రైతు తన ధర తాను నిర్ణయించాలంటే ఒక్క వ్యవసాయం ఎ మీదనే ఆధారపడితే చాలదని విలువ ఆధారిత ఉత్పత్తులను కూడా తాయారు చేయాలని అభిప్రాయపడ్డారు. పొలం లో ఉన్న ప్రతి కీటకం మనకి హాని కలిగించేది కాదని మిత్ర పురుగులు కూడా ఉంటాయని కాబ్బట్టి రైతులు రసాయనాలు పిచికారీ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సాయికి శిరీష దీప్తి శ్రీలత అనుష ఏవోలు అనూష శ్రీకాంత్ అభినవ్ వర్షిని అనుజ, కశ్యప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి,మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లాలో పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ అభివృద్ధి పనులు ప్రగతిపై ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఆరా తీశారు. జిల్లా ఖనిజభివృద్ధి సంస్థ నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులన్నిటిని సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, పంచాయతి అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, పంచాయతీరాజ్ కార్యనిర్వాక ఇంజనీర్, ఉపకార నిర్వాహక ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు, ఇతర సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**వీధి కుక్కల సంఖ్యను తగ్గించుటకు మార్గం సుగమం**



**షాద్ నగర్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలోని సి.ఎస్.కె విల్లాస్ వెనకాల మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. దీంతో ప్రజలకు ముప్పుగా మారిన వీధి కుక్కల సంఖ్యను తగ్గించవచ్చు. ఈ కేంద్రంలో వీధి కుక్కలతో పాటు పెంపు డు కుక్కలు, ఇతర జంతువులకు జనన నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు అగ్గనూర్ బస్వం, రఘు, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, జ్రుమద్ ఖాన్, ఇబ్రహీం, కొప్పునూరి ప్రవీణ్, తుపాకుల శేఖర్, సీతారాం, మాధువలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్లకు సీనియర్ జర్నలిస్టుల సన్మానం....







**హైదరాబాద్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నియమితులైన వారిని సీనియర్ జర్నలిస్టులు శుక్రవారం సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ (పిఆర్ఒ) ఆఫీసర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తో పాటు మొహిసిన పర్వీన్, దేశాల భూపాల్ , పివీ శ్రీనివాసరావు లను సీనియర్ జర్నలిస్ట్ , తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు తో పాటు సీనియర్ జర్నలిస్ట్ పి.జంగారెడ్డిలు కలసి శాలువాతో సత్కరించి సన్మానించారు.

## పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**-మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్**
**-40మందికి చెక్కులను అందజేసిన కిచ్చెన్న**



**మహేశ్వరం,మే16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 40మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరము సీఎం రిలీఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతాధృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రోగులు, బంధువులు పాల్గొన్నారు. ఉచితంగా సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నేతకు కృతజ్ఞతలు తెలిపారు.

## 31 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



**మనోహరాబాద్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోనీ తహశీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ క్రిష్ణ గౌడ్, శోభన్ రాజ్, అశోక్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ

**మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్) ఘట్కేసర్ ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. గట్టు మైసమ్మ ఆలయంలో తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లో రెండు హుండీలు పడేశారు. మొత్తం 6 హుండీలను దోచుకెళ్లారు. రెండు నెలలుగా లెక్కించని ఆరు హుండీలు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

# ఓడినాగెలిచిన నిత్యం ప్రజల కోసం
## పరితపించే నిరంజన్ రెడ్డి ఎక్కడ?

**-కుంభకర్ణుడిలాగ ఆరు నెలలకోసారి నిద్రలేచి నిరంజన్ రెడ్డిని తిట్టే నీవు ఎక్కడ మేఘారెడ్డి?**
**-నిరంజన్ రెడ్డిని ఉరితీయడం కాదు-నిన్ను ఊరి పొలిమేరలు దాటించే రోజులు దగ్గర పడ్డాయి**
**-బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి**




**వనపర్తి,మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నిత్యం ప్రజల్లో ఉండే నిరంజన్ రెడ్డి ఎక్కడ కుంభకర్ణుని నిద్రలో ఉండి అమాసకో పున్నానికో ఒకరోజు కనబడే నీవెక్కడ అని ఎమ్మెల్యేను గట్టు యాదవ్ పత్రికాముఖంగా ప్రశ్నించారు. ఎం.ఎల్.ఏ అసహనం వీడండి.ఎన్నికలలో మీరిచ్చిన వాగ్దానాల సంగతేంటో ప్రజలకు చెప్పాలని

18నెలలు అయ్యింది పద్దెనిమిది పైసల పనిలేదు పేపర్ పులిలాగ వచ్చాయి 1000కోట్లు రానున్నాయి 1000కోట్లు అంటూ ఊరించడమే పనిగా పెట్టుకొని ప్రజలను ఏమార్చినట్లు ప్రతిపక్షాలను ఏమార్చాలని చూస్తే తగ్గేదే లేదు గుర్తుపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరిస్తున్నాము అని

పొద్దుగాల లేస్తే నిరంజన్ రెడ్డి నీ తిట్టాలి నిరంజన్ రెడ్డినీ తిట్టాలి ఇదే మీ పని మీకు నిరంజన్ రెడ్డి ఫోబియా పట్టినట్టు ఉంది మిమ్మల్ని నిమ్స్ హాస్పిటల్ కు తరలించాలని కుటుంబ సభ్యులకు సూచిస్తున్నాం అని ఎన్నికలకు ముందు ఆరు చందమామలను దించుతా...ఏడు సూర్యులను దించి అభివృద్ధి చేస్తా అని లేనిపోని వ్యక్తిగత విషయాలు ప్రచారం చేసి గెలిచిన నీవు ఎన్ని వాగ్దానాలు అమలు పరచారో ఏమాత్రం అభివృద్ధి చేశారో ఆత్మవిమర్శ చేసుకోండి అని జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ రోజు నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేఘారెడ్డి మెగాబ్రోకర్ గా మారిన వైనం.ఉమ్మడి జిల్లాలో, హైదరాబాద్ సచివాలయంలో కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు చేసిన ఆందోళన అందరికీ తెలుసుఅ వసూళ్లు చేసిన బ్రోకర్ ఎవరో కూడా ప్రజలకు తెలుసుఎన్నికల హామీలు అమలు చేయమంటే

కారుకూతలు, కుక్క అరుపులు కొంతమందిని కిరాయికి పెట్టుకుని అబద్ధపు విష ప్రచారాలు , వ్యక్తిగత ఆరోపణలు చావులకు ఎదురు చూసుకుంటూ రూ.5 వేలు ఇస్తున్న అని గొప్పగా ప్రచారం

నియోజకవర్గంలో రైతులకు 400 పశువులు ఇచ్చి వారి వ్యవసాయం నిలబెట్టిన గొప్ప మనిషి నిరంజన్ రెడ్డి కానీ ఎన్నడూ బయటకు చెప్పుకోలేదు

ఎవ్వరికి సాయం చేసినా ప్రచారం చేసుకోలేదు 2014లోనే పెద్దమందడి మండలంలో బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో గెలిచింది దానిని గమనించి దుర్బుద్ధితో , దురాలోచనతో బీఆర్ఎస్ పార్టీలో చేరి అవకాశం కోసం కుట్రలు, అధికారం కోసం నిందారోపణలు రఘునందన్ రావుతో ఉన్న స్నేహంతో అబద్దపు ఆరోపణలు చేయించి విషం చిమ్మారు ఈ రోజు అదే రఘునందన్ రావు 84 ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా పట్టా చేసుకున్నాడు

ఇక్కడ బట్ట కాల్చి మీదేసి బద్నాం చేశారు,కాంగ్రెస్ పార్టీలో చేరి డబ్బులు ఇచ్చి చిన్నారెడ్డికి వచ్చిన టికెట్ ఎత్తుక పోయారు అడ్డిమార్ గుడ్డి దెబ్బలో గాలిలో గెలిచి ఈ రోజు హామీలు అమలు చేయమంటే లేకి కూతలు కూస్తున్నావు నీలాంటోన్ని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం అవుతున్నది అవకాశం వచ్చింది .. అధికారం దక్కిందికక్షగట్టి ఏం చేసినా హుందాగా ఎదుర్కొంటాం ఏడాదిన్నర కాలంగా అవే నిందారోపణలు .. అబద్ధాల ప్రచారంసమయం వచ్చినప్పుడు ఖచ్చితంగా సమాధానం చెబుతాం అబద్దాలు అడ్డగోలుగా వ్యక్తిగత ధూషణలు. ప్రచారం చేస్తున్న వారికి బుద్ధి చెప్పుకో నియోజకవర్గానికి నీవు ఏం.ఎల్.ఏ అయిన తర్వాత ఒరగబెట్టింది శూన్యం. ఊకదంపుడు ఉపన్యాసాలు, రిక్త హస్తాలు. ఏ మండలానికి వెళితే ఆ మండలములోఅమలుకాని,అనువుగాని హామీలు ఇచ్చి మోసం చేసిన సంగతి ప్రజలు యాది మరవలే.

పెబ్బేరు సంత గెలిచిన నెలలో 16ఎకరాలు కాదు 30ఎకరాలు సంతకు ఇప్పిస్తా అంటివి ఎక్కడ పోయింది సంత పెబ్బేరు ప్రజలకు చెప్పాలి.

రెవెల్లి మండలంలో తలపనూరు గ్రామాని నాగర్ కర్నూల్ కలుపుతా అని ఆచరణ సాధ్యం కాని హామీ ఇస్తివి ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎదుల మండలం నిరంజన్ రెడ్డి సాధిస్తే నేను సాధించిన అని గొప్పలు చెప్పుకుంటూ నేటికి కార్యాలయం పూర్తి స్థాయిలో పనిచేస్తుందా ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు నీళ్లు తరలించడానికి రైతుల భూములకు నష్టం జరిగే విధంగా కాంట్రాక్టర్లకు లాభం చేకూరేవిధంగా ప్రభుత్వం జీ.ఓ ఇస్తే నిద్రపోతున్నారా....ప్రజలకు సమాధానం చెప్పాలి. ఘనపురం మండలములో గణప సముద్రము నీటి మునక రైతులకు 12లక్షలు కాదు 20లక్షలు ఇప్పిస్తా అంటివి. కట్ట వెడల్పు సవరించి నీ అనుచరులకు అప్పనంగా ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్నావు ప్రజలకు సమాధానం చెప్పాలి. పెద్దమందడి మండలం నా సొంతం అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతా వేలుటూరు మండలం చేస్తా అంటివి ప్రజలకు సమాధానం చెప్పాలి. గోపాలపేట మండలములో షాడో ఏం.ఎల్.ఎగా చెప్పుకుంటూ అధికారులపై పెత్తనం చేస్తూ సొంత ప్రయోజనాలు పొందుతున్న వాళ్ల గూర్చి ప్రజలకు సమాధానం చెప్పాలి. వనపర్తి పట్టణములో దశాబ్దాల కల రోడ్ల విస్తరణ నిరంజన్ రెడ్డి సాధిస్తే 10శాతం పనులు పూర్తి చేయలేకపోవడం మీ అసమర్థత. ఐ.టి హబ్,పాలిటెక్నిక్ ఆధునీకరణ ఎంతవరకు వచ్చింది. 160కోట్లతో మోడల్ హైస్కూల్ ఎక్కడ,ఇంటిగ్రేటెడ్ విద్యా సముదాయం ఎక్కడ? జర్నలిస్టులకు ప్లాట్లు ఇస్తా అని మా నాయకుడిపై బురదచల్లి వాళ్లను మచ్చిక చేసుకొని నేడు వాళ్ళ ఊసే ఎత్తడం లేదు. మేఘన్న సేన పేరిట రాత్రి పగలు నీ గెలుపు కోసం పనిచేసిన యువత నేడు అసంతృప్తితో రగిలిపోతున్న విషయం మీకు తెలవదా. అసలు విషయానికొస్తే నిరంజన్ రెడ్డి గారి మీద ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత తప్పుడు ఆరోపణలు పాడిందే పాట పాసుపండ్ల దాసరి అన్నట్లు చెబుతూనే ఉన్నావు ప్రభుత్వం మీది నీవు ముఖ్యమంత్రిగారికి,ఉప ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు అంటారు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాని సొల్లు కబుర్లు ఎందుకు అని ప్రశ్నించిన, ఎన్నో సార్లు సవాలు విసిరిన సమాధానం లేదు. నియోజకవర్గాన్ని పలువురు మేధావులు ఏం.ఎల్. ఏలుగా పనిచేశారు. ఒక్కొకరు అభివృద్ధిలో ప్రత్యేకత చూపెట్టారు కొన్ని అభివృద్ధి పనులకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారు. వారిలాగా శాశ్వత అభివృద్ధి చేసి ప్రత్యేకత చాటుకోవాలని సూచిస్తునాము ఆరు గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తుంటే వాళ్లకు ముఖం చాటేసి అసహనంతో నిరంజన్ రెడ్డినీ అడిపోసుకోవడం న్యాయమా....మేఘారెడ్డి. పిన్న వయసులో అదృష్టం కొద్ది ఎం.ఎల్.ఏ అయ్యావు. నిరంజన్ రెడ్డి గారి చేసిన అభివృద్ధిని మించి అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచిస్తున్నము. ఈ సమావేశములో స్టార్.రహీమ్,జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# ఘనంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు

**-ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న 211 మంది**
**-చిలుకూరి బాలాజీ ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**







**చేవెళ్ల,మే16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు చేవెళ్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య తనకుటుంబ సభ్యులతో చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అంతకు ముందు చేవెళ్ళ లోని మహనీయుల విగ్రహాలకు ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాలలు వేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేజీఆర్ గార్డెన్లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం శిబిరంలో 211 మంది రక్తదానం చేశారు. అనంతరం అభిమానులు గజమాలను వేసి సంబరాలు చేశారు.నాయకులు టపాసులు పేల్చి కేజీఆర్ గార్డెన్ లోని ప్రజాప్రతినిధులు తెచ్చిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అనీత హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేను వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం

**- హరీష్ రావు, కేటీఆర్‌లను కలిసిన ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నేడు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ వ్యాప్తి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, “బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శి. పార్టీకి న్యాయం చేసేందుకు నా వంతు కృషి నేను మరిచిపోను. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటాను” అని స్పష్టం చేశారు. పార్టీ స్థాయిని తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు అవసరమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో, రాష్ట్రంలో గత 16 నెలలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధిని నిలిపివేసిన ప్రభుత్వం ప్రజలను నిరాశలోకి నెట్టి వేసిందని, ప్రజా సమస్యల పట్ల ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యలను వెలికితీయడం కోసం ప్రజల్లోకి వెళ్లాలని, వ్యతిరేక ధోరణులపై గట్టి పోరాటం చేయాలని కేటీఆర్, హరీష్ రావు ఉప్పల వెంకటేష్‌కు సూచించినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణ దశలో ఉన్న ఈ సమయంలో, రాజకీయ అనుభవం కలిగిన నేతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఉప్పల వెంకటేష్ చూపిన స్పందన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. “నిజమైన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ విలువ ఇస్తుంది. పార్టీకి నిబద్ధతతో పని చేస్తే ప్రజల మద్దతు లభించడం ఖాయం. నేను పార్టీ గౌరవాన్ని నిలబెట్టడంలో భాగస్వామిగా ఉంటాను” అని వెంకటేష్ తేల్చిచెప్పారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ పై సర్కార్ నిర్లక్ష్యం

**-టీఎస్ఎస్వో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్**
**-రూ.8,000 కోట్లకు చేరిన బకాయిలు**
**-ప్రమాదంలో లక్షల మంది విద్యార్థులకు భవితవ్యం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి.**



**ఆమనగల్లు, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత ధరణితో లక్షల మంది పేద విద్యార్థుల భవితవ్యం ప్రమాదంలో పడిందని టీఎస్-ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు రూ.8,000 వేల కోట్లకు పెరిగిపోయిన ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణం చెల్లించాలంటూ ఆమనగల్ లో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఇకపై అన్ని నిర్ణీత కాల పట్టిక ప్రకారం వాయిదాల్లే కుండా చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కోరారు. రియంబర్స్ మెంట్ బకాయిలతో సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేటు కాలేజీలు, అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొందన్న లక్ష్మి నివాస్ గారు వేల సంఖ్యలో కాలేజీలు అప్పులతో మూతపడుతున్నాయని గుర్తు చేశారు.కోర్సులు పూర్తిచేసిన పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందక ఉద్యోగాలకు దరఖాస్తు చేయలేక ఉన్నత విద్య అభ్యాసించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. కాలేజీ యజమాన్యాలకు విద్యార్థులకు మధ్య జరిగిన గొడవలు పోలీస్ స్టేషన్ ల వరకు వెళుతున్న పట్టించుకోరా? అని రాష్ట్ర సర్కార్ ను నిలదించారు. ‘ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఓటీఎస్ కింద సెటిల్ చేసి ఇకనుంచి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చెల్లిస్తామని గతంలో జేఎన్టీయూలోను అసెంబ్లీలోను సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు’ అని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ గుర్తు చేశారు. తక్షణం ఫీజు బకాయిలు చెల్లించకపోతే తదుపరి పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, రాష్ట్ర కోఆర్డినేటర్ సుదర్శన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చిక్కి, సందీప్, టీఎస్ఎస్వో ఆమనగల్ మండల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ భరత్ గురూజీ జన్మదిన వేడుకలు



**హయాత్ నగర్ మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సత్య శ్రీ జ్ఞాన సాయి పాదుక మందిర స్థాపకులు తన ఆక్యుప్రెషర్ వైద్యంతో ఎన్నో వేల మందికి అనారోగ్య సమస్యలను దూరం చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అనేక అవార్డులు పొంది నిరుపేదలైన వారికి అల్పాహారం అన్నదాన కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి శ్రీ సాయి అన్నపూర్ణ సేవా ట్రస్ట్ స్థాపించి ఆధ్యాత్మిక మార్గంలో సమస్యలను పరిష్కరించి సమాజంలో తనదైన గుర్తింపు పొందిన డాక్టర్ సత్య శ్రీ భరత్ గురూజీ తన జన్మదిన సందర్భంగా శుక్రవారం సాహెబ్ నగర్ లోని త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయమునందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నానుడిని అందరూ మార్గదర్శకంగా తీసుకుని ముందుకు నడవాలని సూచించారు త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు గురూజీ కి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఖబర్దార్ దేప భాస్కర్ రెడ్డి మరొక్కసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం

**-పదే పదే రాజీనామా చేయి అని సబితా ఇంద్రారెడ్డిని అడగటం హాస్యాస్పదంగా ఉంది**

**- నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చూసి మూడుసార్లు ఎమ్మెల్యేను చేశారు.... మిమ్మల్ని మూడో స్థానంలో ఉంచారు**

**- మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి**



**మహేశ్వరం,మే16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.....

అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి మంచి చేస్తారనే ఉద్దేశంతో ప్రజలు దీవించి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపంచారు...మిమ్మల్ని 3 వ స్దానంలో ఉంచారు.. అవగాహన లేకుండా మాట్లాడిన దేప.భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల.అరవింద్ శర్మ మాట్లాడుతూ...నిన్న జల్పల్లి మున్సిపాలిటీ ప్రెస్ మీట్ లో అవగాహన లోపంతో మాట్లాడి అభాసు పాలైన దేప భాస్కర్ రెడ్డి మీ స్థాయి మించి మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులందర్నీ కూడా ప్రశ్నిస్తా ఉన్నాం.. జల్పల్లి మున్సిపాలిటీతోపాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్ల నిధులతో మహేశ్వరము నియోజకవర్గము రూపురేఖలు మార్చిన ఘనత సబితా ఇంద్రారెడ్డి కే దక్కుతుంది.. గతంలో చేసిన అభివృద్ధి కరపత్రాలు ద్వారా తెలియజేశాము మీ దగ్గర లేకపోతే మరలా పంపిస్తాను కరపత్రము.. చూసి తెలుసుకొని మాట్లాడు.. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల గురించి ప్రత్యేకంగా మాట్లాడావు, ఆ పథకం తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీ, 380 చెక్కులకే పెద్ద గొప్పగా మాట్లాడావు, అదే వేదికలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచడం జరిగింది కావాలంటే బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకో.. పదేపదే రాజీనామా చేయి రాజీనామా చెయ్ అని సబితా ఇంద్రారెడ్డిని అడగటం హాస్యాస్పదంగా ఉన్నదని...ఇదే విషయం మీరు రేవంత్ రెడ్డికి చెప్పు ఆయనను రాజీనామా చేయించ గలరా అని...ఘాటుగా వ్యాఖ్యానించారు... మరియు ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేశారు ఏం అభివృద్ధి చేశారు అని అడిగాడు,.. బరాబర్ సబితమ్మ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మినిస్టర్,.. నువ్వేంది నువ్వు ఏ అర్హత ఉండి మాట్లాడుతున్నావ్ అది చెప్పు ముందు..జల్పల్లో ఎంటర్ అయ్యేటప్పుడు కమాన్ నుంచి మొదలుకొని నువ్వు ప్రెస్ మీట్ పెట్టిన ఆఫీసు వరకు నీ కారు బ్రేక్ లేకుండా గేరు మార్చకుండా వచ్చిందంటే అది సబితమ్మ చేసిన అభివృద్ధి కదా...రాత్రిపూట మిరమీట్లు కొలిపే కాంతులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన ఘనత సబితమ్మది కదా.. నీ స్థాయి మాకు తెలుసు నువ్వు స్థాయి మరిచి సబితా ఇంద్రారెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు తగిన గుణపాఠం చెప్తాం బిడ్డా..పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలు 420 అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు తప్ప,గత ప్రభుత్వం మీద సబితా ఇంద్రారెడ్డి మీద ఆరోపణలు చేయడం మీ మూర?త్వానికి నిదర్శనము..,ఖబడ్దార్ దేపా భాస్కర్ రెడ్డి మరొకసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం.. అని హెచ్చరించారు.కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్, మహేశ్వరం మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగపాటి నవీన్, మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్, కటికల మహేందర్, మిద్దింటి సిద్ధులు, గాజుల శ్రీశైలం, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్మెట్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ లో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులను ప్రభుత్వం తృప్తిగా ఉంచితేనే రాష్ట్ర అభివృద్ధిలో ముందుకెళుతుందని వారు కూడా సంతృప్తిగా పనిచేస్తారని అన్నారు. దేశ అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులను బోధన అభ్యసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పేద మరియు గ్రామీణ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటలోనూ, వారి అభివృద్ధిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవి ఎన్ రెడ్డి వెంట తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పెంటయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేశ, మండల p విద్యాధికారి జగదీశ్వర్ సార్, రిసోర్స్ పర్సన్ లు జి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, శ్రీశైలం, కిరణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి మరియు సోషల్ టీచర్లు పాల్గొన్నారు.

# మే 18న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

**కల్వకుర్తి, మే 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తిలో జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు మే 18న ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనదలచిన అథ్లెటిక్స్ క్రీడాకారుల కోసం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏం విజేందర్ యాదవ్, సోల పోగు ల స్వాములు తెలిపారు. వచ్చే నెల 1న హైదరాబాద్ సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ జరగనున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో ఎంపికలు జరుగనున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో పోటీదారులు తమ ఒరిజినల్ పత్రాలు మరియు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుంది. వయో పరిమితి ప్రకారం 8 సంవత్సరాలలోపు బాలబాలికలు 2017 జూన్ 2 నుండి 2019 జూన్ 1 మధ్యలో జన్మించి ఉండాలి. 10 సంవత్సరాలలోపు బాలబాలికలు 2015 జూన్ 2 నుండి 2017 జూన్ 1 మధ్యలో జన్మించిన వారు అర్హులు. 12 సంవత్సరాల లోపు బాలబాలికలు 2013 జూన్ 2 నుండి 2015 జూన్ 1 మధ్యలో జన్మించి ఉండాలి. ఈ పోటీల్లో బాలబాలికలకు పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్, టెన్నిస్ బాల్ త్రో వంటి విభిన్న క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జిల్లాలోని యువ అథ్లెట్లకు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించే అద్భుత అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నాగర్ కర్నూల్‌లో విద్యాభివృద్ధిపై సమీక్ష తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల చర్చ



**నాగర్ కర్నూల్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లా తోడుకుర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. వేసవి సెలవుల అనంతరం కొత్త విద్యార్థుల ప్రవేశానికి ప్రోత్సాహం అందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు మాట్లాడుతూ విద్య అనేది జీవితాన్ని మారుస్తుందనే మహత్తరమైన శక్తి అని పేర్కొన్నారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని సూచిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే ఉచిత బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, మధ్యాహ్న భోజనం, గుడ్లు, అంబలి వంటి అన్ని వసతుల గురించి వివరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు ప్రకాష్, అంజయ్య, అల్వాల వెంకట నరసింహారెడ్డి, జి. రమేష్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానికులు విద్యాభివృద్ధికి తమ సహకారం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**డిసిసి అధికార ప్రతినిధి – గూడూరు శ్రీనివాస్ రెడ్డి**



**కడ్తాల్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో పిడిజి చెన్న కిషన్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న రాగి అంబలి ఉచిత పంపిణీ కార్యక్రమంలో భాగంగా డీసీసీ అధికార ప్రతినిధి గుడూరు శ్రీనివాస్ రెడ్డి తల్లితండ్రులైన కీ.శే గూడూరు పుష్పమ్మ నారాయణ రెడ్డిల జ్ఞాపకార్ధంగా పిడిజి చెన్న కిషన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఎంపీడీవో సుజాత, స్థానిక ప్రజాప్రతినిధులతో, నాయకులు, లయన్స్ క్లబ్ మిత్రులతో కలిసి మండల పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత రాగిఅంబలి ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అమనగల్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నా యొక్క తల్లితండ్రులైన కీ.శే గూడూరు పుష్పమ్మ నారాయణ రెడ్డిల జ్ఞాపకార్ధంగా ప్రజలందరికీ ఉచిత రాగి అంబలి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా సేవలందించడంలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఒక క్లబ్ మాత్రమే కాదని, సమాజ సేవకు శక్తివంతమైన ఉద్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు లయన్ బీచ్యా నాయక్, సేవాదల్ అధ్యక్షులు లయన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లయన్ క్యామ రాజేష్, నాయకులు జాంగిర్ అలీ, మాలే మల్లేష్ గౌడ్, కృష్ణ, బిక్షపతి, మల్లయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంఘీభావం తెలిపిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "టిఏడి ఏరో స్పేస్ ఫాస్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులు.. కుమార్, భాస్కర్, రహీం, బాబురావు, జ్ఞానేశ్వర్, సత్యనారాయణరెడ్డి, వినేష్, కార్మికులు నూతనంగా (ఐఎన్ టి యు సి) యూనియన్ పెట్టడంతో కంపెనీ యాజమాన్యం కార్మికులను బయటకు పంపడం జరిగింది. కొన్ని రోజుల నుంచి కంపెనీ ముందు కూర్చొని స్ట్రైక్ చేయడం జరుగుతుంది.. కార్మికులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటూ అందరితో నిత్యం కార్మికుల కోసం ఎంత దూరమైనా వెళ్లి న్యాయం చేయడమే నా లక్ష్యం అంటూ, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్మికులకు అండగా ఉంటా అని కార్మికులకు మనోధైర్యం చెప్పి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలు కాదు - ప్రకృతి ఇచ్చిన వరం



నిర్మల్ జిల్లా లో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖకారులు.



యన్. నవీన్ నాయక్, మండల వ్యవసాయ అధికారి, పెంబి, నిర్మల్ జిల్లా

-పంట కొయ్యలతోనే చేనుకు చేవ అంటున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
-కోతల అనంతరం కాల్చడంతో వాయు కాలుష్యం ముప్పు.
-పత్తి కొయ్యలతో చేసిన బయోచార్ వల్ల నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెంపు.
-నేల ఆరోగ్య పరీక్షణలో బహుళ ప్రయోజనకారిగా పంట అవశేషాలు

**నిర్మల్, మే 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరి , పత్తి ,మొక్కజొన్న తదితర పంటల కోతల అనంతరం పొలంలో మిగిలిపోయిన ఆయా పంటల కొయ్యలను కాల్చడం మన రైతన్నలకు తరతరాలుగా ఆనవాయితీగా వస్తోంది. కానీ ఇలా పంట కొయ్యలను కాల్చడంతో రైతులు తాము స్వయంగా నష్టపోవడమే కాకుండా వాతావరణం లో తీవ్రమైన మార్పులకు కూడా కారణమవుతున్నాయి అని నిర్మల్ జిల్లా పెంబి మండల వ్యవసాయ అధికారి నవీన్ నాయక్ తెలిపారు. పంట కోతల అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం వల్ల ఎదురయ్యే దుష్ప్రభావాలు మరియు పంట వ్యర్థాల యాజమాన్యం గురించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ మధ్యనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా భారతదేశంలో పంట వ్యర్థాలను బహిరంగంగా తగలబెట్టడాన్ని నిషేధించి ఇలాంటి చర్యలకు కారణమైన వారికి రూపాయలు 25 వేల వరకు జరిమానా విధిస్తోంది. వరి, పత్తి, మొక్కజొన్న మొదలగు పంటల కోతల తరువాత వేరే పంటను వేయాలనుకునే రైతులు పాత పంటల కొయ్యలను తగలబెట్టిన తరువాత భూమిని దున్ని వేరే పంటలు వేస్తారు. దీంతో భూమిలో ఉండే పురుగులు, వాటి కోషస్థ దశలు, ఇతర వ్యాధికారక కీటకాలు పోతాయని భావిస్తుంటారు. కానీ ఇలా చేయడంతో నేల యొక్క భౌతిక రసాయనిక స్వభావంలో మార్పులు వస్తాయి. పంటల వ్యర్థాలను కాల్చడం తో పంట వ్యర్థాల్లో ఉండే సేంద్రియ కర్బనం కాస్త కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ వంటి అత్యంత ప్రమాదకరమైన గ్రీన్ హౌస్ వాయువుల విడుదలకు కారణమై ఓజోన్ పొరకు చిల్లులు పడేలా చేసి వివిధ వాతావరణ సంబంధిత సమస్యలకు కారణం అవుతుంది. యాంత్రికరణ కారణంగా రైతులు వరిని నేలకు దగ్గరగా కోయకుండా 30 సెంటీమీటర్ల వ్యక్తులు కోయడంతో దాదాపుగా 30 నుండి 40% గడ్డి పంట అవశేషంగా మిగిలిపోతుంది. ఇలా సగటున ఎకరానికి ఒకటి నుంచి రెండు టన్నుల గడ్డిని వృధాగా తగలబెడుతున్నారు. సాధారణంగా ఒక టన్ను గడ్డి తయారవడానికి సుమారుగా 5 కేజీల యూరియా, 11 కేజీల భాస్వరం, 15 కేజీల పొటాష్ అవసరమవుతాయి. సేంద్రీయ కర్బన శాతం అధికంగా ఉండే ఈ గడ్డిని భూమిలోనే కలియ దున్నడంతో భూమికి నత్రజని భాస్వరం తో పాటు సేంద్రియ కర్బన పదార్థాన్ని చేర్చి భూమి గుల్లబారే లాగా చేసి నేల యొక్క నీటి నిల్వ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. వరి లో పంట కోతల అనంతరం నేలలో నిల్వ ఉండే నీటిని వినియోగించుకుని కొయ్యలను నీళ్లలోనే కలియదున్ని ఆఖరి దుక్కిలో ఈ ఎకరాకు 100 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువును వేసుకుంటే కొయ్యలు త్వరగా కుళ్ళి భూమికి సారాన్ని ఇస్తాయి. పత్తి పంట కోతల అనంతరం కొయ్యలను కాటన్ స్టెమ్ ష్రేషర్ తో పొడిగా మార్చి నెలలోనే కలియ దున్నేయాలి. వాతావరణ కాలుష్యానికి కారణమైన కార్బన్డయాక్సైడ్ ను తగ్గించడానికి అలాగే నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచడానికి ఎంతగానో ఉపయోగపడే పంటల వ్యర్థాలను సక్రమంగా వినియోగించుకుంటే అధిక దిగుబడికి ఆస్కారం ఉంటుంది.

**పంట కొయ్యలను కాల్చడంతో అనేక దుష్ప్రభావాలు:-**
పంట వ్యర్థాలను కాల్చడంతో పంటల వ్యర్థాలు ఉండే సేంద్రియ కార్బన్ కాస్త కార్బన్ మోనాక్సైడ్ కార్బన్ డయాక్సైడ్ వంటి అత్యంత ప్రమాదకరమైన గ్రీన్ హౌస్ వాయువులుగా విడుదలై ఓజోన్ కొరకు చిల్లులు పడేలాగా చేసి వివిధ వాతావరణ సంబంధిత సమస్యలకు కారణం అవుతుంది. అంతే కాకుండా దీనివల్ల నేల యొక్క భౌతిక, రసాయనిక స్వభావం లో మార్పులు జరిగి భూసారం నశించుటకు దారితీస్తుంది. రైతులకు మిత్రులుగా భావించే వానపాములు, సూక్ష్మ జీవులు నశించి తదుపరి పంటలలో క్రిమి కీటకాల ఉధృతి పెరగడం వంటి పరిస్థితులకు అవకాశం ఏర్పరచినట్లు అవుతుంది. కావున రైతులు పంట కోతల అనంతరం చేలలో మిగిలే పంట అవశేషాల సరైన యాజమాన్యం చేపట్టి ప్రకృతి పంట చేలకు ఇచ్చిన ఈ వరాన్ని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలి.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి







-సిఐ కృష్ణంరాజు

**యాచారం,మే 16( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సైబర్ మోసగా ళ్లతోజాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో సైబర్ నేరాలపై అవగా హన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయన్నారు. బ్యాం కులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడు తూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారన్నారు. ఓటీపీలు చెప్పవద్దన్నారు. సైబర్



నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు.మరియు విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు.నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.గంజాయి మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ,డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాపిక్ రూల్స్ పాటించాలని సూచించారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటం, బాల్య వివాహాల చేయడం, వారిని ప్రొత్సహించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సింబంది గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు యువకులు విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు గులాబిపువ్వు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన డీ ఎం కవిత

**ఘట్ కేసర్ మే 16( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఆర్టీసీ మర్యాద దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత గులాబీ పువ్వులను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఘట్ కేసర్ ఆర్టీసీ బస్టాండులో శు క్రవారం మర్యాద దినోత్సవ కార్యక్రమాన్ని




నిర్వహించారు. బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గులాబీ పువ్వులను ఇచ్చి సన్మానించారు.ఆర్టీసి బస్సు సురక్షితంపై అవగాహన కల్పించారు. బస్సు ఎక్కే టప్పుడు, దిగేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) చంద్రమౌళి, ప్రయాణికులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# తుర్కియే, చైనా ను వణికించిన భూకంపం



**చైనా మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చైనా లో భూకంపం సంభవించింది. యునాన్ ప్రావిన్స్ లో శుక్రవారం ఉదయం 6:30 గంటలకు భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు శుక్రవారం తెల్లవారుజామున ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై దీని తీవ్రత 4గా నమోదైనట్లు ఎన్‌సీఎస్ వెల్లడించింది.గురువారం రాత్రి తుర్కియేలోనూ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. కొన్యా ప్రావిన్సులోని కులు జిల్లా కేంద్రానికి 14 కి.మీ దూరంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.2గా నమోదైంది. రాజధాని అంకారాతోపాటు సమీప నగరాల్లోనూ ప్రకంపనలు వచ్చినట్లు స్థానిక మీడియా నివేదించింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు భయంతో ఇళ్లు, ఆఫీసుల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, నష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం లేదు.

# భారత్ సామర్థ్యం ముందు చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ ఎందుకూ పనికిరావు

-అమెరికా రక్షణ నిపుణుడు




**మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉగ్రవాదాన్ని పోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్ సమర్థించారు. పాక్‌పై భారత్ దాడి, రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్‌లోని ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమన్న సందేశాన్ని దాయాదికి పంపిందన్నారు.ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడేకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జాన్ స్పెన్సర్ మాట్లాడుతూ.. భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ చాలా బలహీనమని అభిప్రాయపడ్డారు. భారత్ సామర్థ్యం ముందు అవి ఎందుకూ పనికిరావన్నారు. 'అటు దాడికి అవసరమైన దూకుడును, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని భారత్ చూపించింది. పాక్ డ్రోన్ దాడులు, హై-స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంతో సహా తనను తాను విజయవంతంగా రక్షించుకోవడంలో భారత్ విజయవంతమైంది. పాక్‌ను ఎప్పుడైనా, ఎక్కడైనా దెబ్బ కొట్టగలమని నిరూపించింది. భారత్‌పై దాడికి చైనా వైమానిక రక్షణ వ్యవస్థను పాక్ ఉపయోగించింది. అవి ఘోరంగా విఫలమయ్యాయి. భారత సామర్థ్యం ముందు అవి నిలువలేకపోయాయి. భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యానికి బ్రహ్మోస్ క్షిపణి నిదర్శనం. చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలను బ్రహ్మోస్ ధ్వంసం చేసేసింది' అంటూ భారత్ సామర్థ్యాన్ని కీర్తించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతిదాడిగా మే 10న భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో భారత్ పాక్ భూభాగంలోని 11 వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులకు భారత్ 'బ్రహ్మోస్' క్షిపణులను వాడింది.

# కరుగుతున్న హిమానీనదాలు

- పర్యావరణ వ్యవస్థల రక్షణకు ప్రాంతీయ సహకారం అవసరం
కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్



**ఖాట్మండుమే మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హిమాలయ ప్రాంతంలోని హిమానీనదాలు వేగంగా కరిగిపోతున్నాయని, పర్యావరణం దెబ్బతింటోందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలోని ఎత్తయిన పర్వతాలలో వాతావరణ సంక్షోభం తీవ్రమవుతోందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ చెప్పారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి, కీలకమైన పర్యావరణ వ్యవస్థలను రక్షించుకోవడానికి ప్రాంతీయ సహకారం అవసరమని ఆయన అన్నారు. ఖాట్మండులో శుక్రవారం ప్రారంభమైన 'సాగర్ మాత సంబాద్' కార్యక్రమంలో యాదవ్ ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన అంతర్ ప్రభుత్వ వేదిక ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ) కింద హిమాలయ దేశాలు వన్యప్రాణుల సంరక్షణలో నాయకత్వ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నేపాల్ ప్రభుత్వం శుక్రవారం నుంచి ఆదివారం వరకూ వాతావరణ మార్పులు, పర్వతాలు అనే అంశంపై మొట్టమొదటి సాగర్ మాత సంబాద్‌ను నిర్వహిస్తోంది.